



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 143 | ది. 10-08-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


## వైసీపీకి మరో గట్టి షాక్... కీలక నేత రాజీనామా

**అమరావతి ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీలో వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు రాజీనామా బాట పడుతున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రాజీనామా చేసిన 48 గంటల్లో మరో మాజీ ఎమ్మెల్యే పార్టీకి గుడ్‌బై చెప్పారు.ఏలూరు జిల్లాకు చెందిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) వైసీపీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను పంపించారు.

# సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లో పేదరికం రూపుమాపుతాం

■ ఆర్టిఫియల్ ఇంటలిజెన్స్ గురించి మాట్లాడుకునే రోజుల్లో డోలీ మోతలు కనబడటం బాధాకరం..ఆ పరిస్థితి మారుస్తాం ■ గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్ల ఏర్పాటు ■ గిరిజనుల అభివృద్ధి కోసం ఇకపై చైతన్యం 2.0 కార్యక్రమం ■ 2,191 గ్రామాలకు రోడ్ కనెక్టివిటీ కల్పిస్తాం ■ రూ.2,373 కోట్లతో ప్రతి గిరిజన కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు ■ కూటమి ప్రభుత్వంలో వివక్ష ఉండదు...కక్ష సాధింపులుండవు ■ గత పాలకులు దోచిన ప్రజల సొమ్మును కక్కించి పేదలకే ఖర్చు చేస్తాం ■ గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేసిన సీఎం...అడవి తల్లికి చీర సమర్పించిన చంద్రబాబు



**అమరావతి :ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** 'గిరిజనులు పేదరికంలో పుట్టి పేదరికంలోనే చనిపోతున్నారు. పేదరికం లేని సమాజాన్ని మనం నిర్మించుకోవాలి. ఏ పని చేసినా పేదలను దృష్టిలో పెట్టుకోవాలి. ఆదివాసీల్లో పేదరికం ఎక్కువగా ఉంది...వారిని అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు నేను తప్పకుండా శ్రద్ధ తీసుకుంటా. రాబోయే ఐదేళ్లలో నిర్దిష్ట ప్రణాళికతో పేదరికాన్ని తగ్గిస్తాం. పేరుకు పథకాలు ఇవ్వడం కాదు...వాటి ఫలితాలు ఇచ్చేలా ఉండాలి. చేసే ప్రతి ఒక్క పనితో గిరిజనుల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి మాట్లాడుకుంటున్న ఈ రోజుల్లో డోలీ మోతలు కనబడటం చాలా బాధగా ఉంది. నేను రాజకీయ వివక్ష చూపించను...కక్ష సాధింపులకు పాల్పడను. కానీ రాష్ట్ర ప్రజల ఖజానాను, ఆస్తులను దోచిన వారిని శిక్షిస్తా. దోచిన సొమ్మును రికవరీ చేసి పేదలకు ఖర్చు పెడతా. ఈ రోజు నుండి చైతన్యం 2.0 ప్రారంభమైంది. ఈ 2.0 చైతన్యం ఎక్కడ పేదవాడుంటే అక్కడికొచ్చి మీకు కావాల్సిన వనరులు ఇచ్చి పేదరికం నుండి బయటకు తీసుకొస్తాం. మీ జీవితాల్లో వెలుగులు రావాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఆదివాసీలు పండించే ఉత్పత్తులు, తయారు చేసే కళాకృతులను పరిశీలించారు. అరకు కాఫీని తాగారు. స్వాతంత్రోద్యమంలో ఆదివాసీల పాత్ర, చరిత్రను తెలియజేసేలా రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఆదివాసీ చీరను అడవి తల్లికి సమర్పించారు. అనంతరం ఆదివాసీలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.



**డీఎస్సీ రాసే గిరిజన అభ్యర్థుల కోసం శిక్షణా కేంద్రాలు** 'ఇటీవల 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. డీఎస్సీకి పోటీ పడే గిరిజన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తాం. గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తాం. ఆదివాసీల్లో అనేక కళలున్నాయి అరకు గిరిజన నృత్యం దేశంలోనే ప్రత్యేకమైంది. అనేక కళలున్న ఆదివాసీలు చాలా రంగాల్లో వెనకబడి ఉన్నారు. ప్రతి యేడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని జీఓ నెంబర్ 123ను నాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే విడుదల చేసి నిర్వహించాం. కానీ గత ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం మానేసింది. మన దేవానికి రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఉన్నారు, ఆమెను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. పాఠశాలలో ఉపాధ్యాయిరాలిగా పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి అయ్యారంటే అదీ ఆదివాసీల్లో ఉండే ప్రతిభ. ఆదివాసీలు అనగానే శౌర్యం, ప్రతిభ, నైపుణ్యం కలిగి ఉంటారు. ప్రకృతిని ఆరాధిస్తారు. ఎగ్జిబిషన్ లో ఏకలవ్యుడి ఫోటోలు చూశాను. గిరిజన కుటుంబంలో పుట్టాడు. విలువిద్యను అందించేందుకు గురువులు నిరాకరిస్తే పట్టుదలతో విద్యనభ్యసించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అలాంటి వ్యక్తి గిరిజనుల్లో పుట్టుడం అదృష్టం. వ్యవసాయం, హస్తకళలు, నృత్యం, సంప్రదాయ ఆహారాలను గిరిజనులు పాటిస్తున్నారు. వాటిద్వారా అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలో ఆదివాసీలు పెద్దఎత్తున పోరాడారు. బిర్సాముండా, తాత్యాబిల్, మన తెలుగువారైన కొమరం భీం లాంటి వాళ్లు బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. అల్లూరి సీతారామరాజు మీ అండతోనే బ్రిటిష్ వారి ఆధిపత్యాన్ని అంతం చేయడానికి పోరాడి ప్రాణత్యాగం చేశారు. అందుకే దేశానికే ముద్దుబిడ్డగా మిలిగిలారు. మీ త్యాగాలు, మీ మద్దతు జాతి మరవదు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే పింఛను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచి పెద్దకొడుకుగా ఉన్నా. వాలంటీర్ల లేకుంటే పింఛన్లు ఇవ్వలేరని చెప్పి 35 మంది వృద్ధుల ప్రాణాలు తీశారు. కానీ మనం ఒక్కరోజులోనే 97 శాతం మందికి పింఛన్లు అందించాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి తెలుగుదేశం పార్టీకి ఉంది. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండలాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ద్వారా మీ భూములను దోచుకోవాలని చూశారు. అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశాం.' అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

■ వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు ■ ఆగస్టు 15 కార్యక్రమాలకు రూ.100, రూ.250 ఇచ్చే మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలకు పెంపు ■ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రకటన



**విజయవాడ ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతీ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆనాడు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలకు నిధుల కొరత లేకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీల్లో ఆగస్టు 15న వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నామన్నారు. ఇప్పటి వరకూ మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చేవారు. ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. 2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, 5వేలు పైబడి జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తారు. ఈ మొత్తంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిస్తారన్నారు. పవన్ కళ్యాణ్ ని ఇటీవల పలువురు సర్పంచులు కలిసిన సందర్భంలో స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహణ కూడా కష్టంగా ఉందని వాపోయారు. జెండా పండుగను ఘనంగా చేసేందుకు కూడా తగినన్ని నిధులు ఉండటం లేదని తెలిపారు. ఇందుకు సంబంధించి పంచాయతీలకు ఎంత మొత్తాలు ఇస్తున్నదీ తెలియచేయాలని పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గత 34 ఏళ్లుగా రూ.వంద, రూ.250 చొప్పునే అందిస్తున్నట్లు తెలిపారు. ఆ స్వల్ప మొత్తాలతో కార్యక్రమాల నిర్వహణ సాధ్యం కాదనీ, ఈ వేడుకలను పంచాయతీ సర్పంచులు, సిబ్బంది ఘనంగా చేపట్టాలంటే తగిన మొత్తం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ మేరకు రూ.10 వేలు, రూ.25 వేలు నిర్ణయించారు. పంచాయతీల అధ్వర్యంలో ఆగస్టు 15, జనవరి 26 నాటి కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో కూడా మార్గదర్శకాలు నిర్దేశించారు. జాతీయ వేడుకలైన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల విశిష్టత ఉట్టిపడేలా కార్యక్రమాల నిర్వహణ ఉండాలి. పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 విశిష్టత, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు నిర్వహించాలి. ఆటల పోటీలు నిర్వహించాలి. ఈ పోటీల నిర్వహణలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలి. బహుమతులు అందించాలి. పంచాయతీ పరిధిలోని స్వతంత్ర సమరయోధులు, రక్షణ రంగం నుంచి వచ్చివారినీ, పారిశుధ్య కార్మికులను సత్కరించాలి. పాఠశాలలు, అంగన్వాడీల్లోని పిల్లలకు మిఠాయిలు/చాక్లెట్లు అందించాలి. పారిశుధ్యంపై మహాత్మా గాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలనే కార్యక్రమాలు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించవలసి ఉంటుంది.

# ఆర్టీసీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

■ గత ఐదేళ్ల పాలనలో ఆర్టీసీని నాశనం చేశారు ■ విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడారు ■ మచిలీపట్నం బస్ స్టాండ్‌లో కనీస సదుపాయాలు కూడా కల్పించలేదు■ గత ప్రభుత్వం లో రవాణా మంత్రిగా ఉండీ మచిలీపట్నానికి చేసిందేమీ లేదు■ నూతనంగా కొనుగోలు చేసిన ఐదు బస్సుల్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం,ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర రవాణా రంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం బస్టాండు వద్ద నూతనంగా కొనుగోలు చేసిన బస్సుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు గజమాలతో సత్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెండా ఊపి బస్సుల్ని ప్రజలకు అంకితమిచ్చారు. ఆర్టీసీ ఆదాయం పెంచడమే లక్ష్యంగా గతంలో కార్గో సేవల్ని చంద్రబాబు ప్రారంభించారని, ప్రస్తుతం కొత్త బస్సులతో ఆర్టీసీకి సరికొత్త హంగులు జోడించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించి, తొలివిడతలో 200 బస్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం డిపోకు 5 కొత్త బస్సులు కేటాయించారన్నారు. విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటం ఆడారు. వారి భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చారు. కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు తీసుకున్నారు. అదే సమయంలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుండి ఆర్టీసీ వ్యవస్థను బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నాడు చంద్రబాబు తీసుకున్న కార్గో సేవల నిర్ణయంతో ఆర్టీసీకి మెరుగైన ఆదాయం సమకూరుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఆడబిడ్డలకు శుభవార్త చెబుతామని, ఉచిత బస్సు ప్రయాణానికి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గతంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్నవారు చేసిందేమీ లేదన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో మురుగు నీరు చేరి అవస్థలు పడుతున్నారు. కనీస సదుపాయాలు కూడా లేక ప్రజలు బస్ ప్రయాణమంటేనే భయపడుతున్నారు. ఇప్పటికీ వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిన మురుగు మొత్తం బస్టాండుకు చేరుతోంది. గత ప్రభుత్వ పాపాల నుండి మచిలీపట్నాన్ని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాననని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# పెద్దిరెడ్డి భూ దందాలపై న్యాయ విచారణ జరపాలి

## జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు

## -సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ




**తిరుపతి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూదందాలపై న్యాయ విచారణ జరపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని నారాయణ ఆరోపించారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా భూ దందాలకు పాల్పడ్డారన్నారు. ఆయన ద్వారా భూములు కోల్పోయిన బాధితులు అందరూ ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. జ్యుడిషియల్ విచారణ జరిపితే పెద్దిరెడ్డి కుటుంబం చేసిన భూ కుంభ కోణాలు వెలుగులోకి వస్తాయని నారాయణ అభిప్రాయపడ్డారు. ఇక పలు రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారనన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.15 వేల కోట్లు అప్పుగానే ఇస్తోందని ప్రత్యేక హెూదా కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులిస్తే సరిపోదని, నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. ఏపీలో శాంతి భద్రతలను భూతద్దంలో పెట్టి చూడాల్సిన పని లేదన్నారు. అసెంబ్లీకి వెళ్ళకుండా ఢిల్లీకి జగన్ ఎందుకు వెళ్ళారని నారాయణ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, గెలిచిన ఎమ్మెల్యేలతో ప్రజా సమస్యలపై జగన్ పోరాటం చేయాలే తప్ప పనికిమాలిన పనులు చేయడం మానుకోవాలని సూచించారు. దేశంలో రాబోయే ఏ ఎన్నికలైనా ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ పేపర్లతో పెడితే మంచిదని నారాయణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేరళలోని వయనాడ్‌లో జరిగిన ఘటన బాధాకరమని, ప్రకృతి విలయతాండవానికి ఎంతో మంది బలయ్యారని నారాయణ విచారం వ్యక్తం చేశారు. వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. కేరళ ఘటనపై ప్రధాని మోదీ నిష్పక్షపాతంగా మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. బంగ్లాదేశ్‌లో అవినీతి, అహంభావం పెరిగిందని, ప్రజాస్వామ్యాన్ని షేక్ హసీనా చంపేశారని విమర్శించారు. బంగ్లాదేశ్‌లో విద్యార్థులు, ప్రజా సంఘాలు అనుసరిస్తున్న తీరు సరైందేనని ఆయన అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్ పరిణామాలు నరేంద్రమోదీకి గుణపాఠం లాంటిదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్. సీపీఐ నేతలు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిష్కల్మషమైన జీవితాలకు సాక్ష్యాలు ఆదివాసీలు

## -వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకృతిని నమ్ముకుని జీవించే నిష్కల్మష హృదయులు ఆదివాసీయులని వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకృతిని కాపాడుతున్న అడవి బిడ్డలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం, ప్రాచీన చరిత్రకు, సంస్కృతికీ, సంప్రదాయాలకు నిలువుటద్ధంగా నిలిచే జీవన శైలి ఆదివాసుల సొంతమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. ప్రకృతి మాత బిడ్డలైన గిరిపుత్రులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అడవి తల్లిని వేడుకొన్నారు.

# వేల కోట్లు ఖర్చు చేస్తే రెండు లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారు-మంత్రి నారా లోకేశ్

**అమరావతి ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు 'సాల్ట్' ప్రాజెక్టుపై పాఠశాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన బోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ కచ్చితంగా ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా అందరం మోడల్ పీటీఎం సమావేశాలు వస్తామని తెలిపారు.విద్యపై గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెబుతోందని, వేల కోట్లు ఖర్చు చేస్తే రెండు లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారని లోకేశ్ ప్రశ్నించారు.

## ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు

**అమలాపురం ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** సూపర్ స్టార్ మహేష్



బాబు 49వ జన్మదిన వేడుకలు అమలాపురం రమా థియేటర్ ఆవరణలో కేక్ కౌంటింగ్ ,పేదలకు వస్త్ర దానం జరిగింది తదానంతరం కామాక్షి పీఠంలో అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు కొప్పిశెట్టి నరసింహమూర్తి గౌరవాధ్యక్షులు చొల్లంగి రామకృష్ణ ,కొప్పాడి రమేష్, కాలే గోవింద్, దొమ్మేటి శ్రీను, పాటి రవి, సంసాని రమేష్, దొమ్మేటి స్వామి, పితాని మధు, దంగేటి కనక,అభిమానులు పాల్గొన్నారు.

## కస్టమ్స్ కమిషనర్ గా రామకృష్ణ రాజు యాదవ్



**కాకినాడ ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ పోర్టు కస్టమ్స్ పరిధికి సంబంధించి కస్టమ్స్, పరోక్ష పన్నుల అదనపు కమిషనర్ గా జి.రామకృష్ణ రాజు యాదవ్, శుక్రవారం పోర్టు ఏరియాలో కల కస్టమ్ హౌస్ నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. రామకృష్ణ రాజు యాదవ్ 2011 వ సంవత్సరం ఐ.ఆర్.ఎస్ బ్యాచ్ కు చెందినవారు. రామకృష్ణ రాజు యాదవ్ గుంటూరు కేంద్ర పరోక్ష పన్నుల కమిషనరేట్ నుండి బదిలీ పై వచ్చారు. కస్టమ్ హౌస్ నందు అధికారులు, సిబ్బంది వారికి సాదరంగా స్వాగతం పలికారు.

## అమరలింగేశ్వర స్వామి, చాముండేశ్వరి దేవి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని



**కనిగిరి ఆగస్టు 9 వార్తా ప్రభ ప్రతినిధి** అమరావతిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరలింగేశ్వర స్వామి, బాల చాముండేశ్వరి దేవిని శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాలలో ఆనందాలు వెల్లి విరియాలని వారిరువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి గోపి దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డిలకు స్వామివారి పట్టు వస్త్రం, స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలు అందజేశారు.

## సిహెచ్సీ లో సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం

### సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్.



**పొదలకూరు ఆగస్టు 09 (వార్తాప్రభ)** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతినెలా 9వ తేది గర్భవతుల దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా గర్భవతులకు పౌష్టికాహారం అందించడం వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం, అవసరమైన మందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు భారతి హోమ్ కేర్ హెల్త్ కేర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సీహెచ్సీ లోని గర్భవతులకు పౌష్టికాహారం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఎండీ పవన్ కుమార్ గోపీకృష్ణ చంద్రశేఖర్ నాగరాజు మణి భారతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

In the Court of
VIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. No. 87/2022
Between :-
బాయన జయ లక్ష్మీ ... పిటీషనరు
And
అముదాలపల్లి హనుమయ్య మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు
To
R-1 : అముదాలపల్లి హనుమయ్య,
S/o. కోటయ్య, కారు డ్రైవరు,
R/o. 1-33-214, 5th Lane, నేతాజీనగర్,
గుంటూరు, గుంటూరు జిల్లా.
పై నెంబరు గల పిటీషన్ను పిటీషనరు తనకు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 16-08-2024 నకు వాయిదా వేసినారు. ది. 16-08-2024న ఉదయం గం. 10-30 ని.లకు మీరు ప్రత్యక్షంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.
(By Court Order)
I. మురళీ కృష్ణధర్
M.A. , L.L.M.,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096.
9-8-2024

## విద్యా కమిటీ కమిటీ చైర్మన్ కాకర్ల సురేష్ కు సన్మానం



**పెడన ఆగస్టు 9 (వార్తా ప్రభ, ప్రతినిధి)** చెన్నూరు శివారు గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగినటువంటి విద్యా కమిటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కాకర్ల సురేష్ ను గొల్లగూడెం తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నాయకులు చెన్నూరు శేఖర్ ఎర్రంశెట్టి చంద్రశేఖర్ ఎర్రం శెట్టి శివ ఉమ్మడిశెట్టి బాబురావు పాల్గొని అభినందించడం జరిగింది.

## కాలేజీ విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత



**పెడన ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను బాగ్స్ నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో ఈ కాలేజీ అత్యధిక ఉత్తీర్ణత సాధించిన కళాశాల ప్రస్తుతం విద్యార్థుల అడ్మిషన్స్ తగ్గడం బాధాకరం. కానీ ప్రిన్సిపాల్ చాలెంజ్ చేశారు ఈ కళాశాలను రాష్ట్రంలో ఉత్తీర్ణత లో త్రీ లో ఉంచుతామని అన్నారుదానికి నేను పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు అధ్యాపకులకు విద్యార్థులు మంచి స్థితికి మంచి లక్ష్యానికి చేరుకుంటారో అప్పుడు వారి ఆనందానికి అవధులు ఉండవు అని కాబట్టి విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించాలి అని అన్నారు కళాశాల సమస్యల పరిష్కారం కోసం తప్పక పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూవిద్యార్థులందరూ సింప్లిసిటీ నీ అలవర్చుకోవాలి. ఇది నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన తద్వారా ఉన్నత విలువలు కలుగుతాయిఇక్కడ అనేక పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. వారు ఇంటి దగ్గర తల్లితండ్రులు అనేక జాయిన్ అయ్యారు కష్టనష్టాలను ఎదుర్కొని మిమ్మల్ని చదివిస్తున్నారువిద్యార్థులందరూ మీ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్చే విధంగా ఉన్నత ఉద్యోగాలను పొందాలని ఆకాక్షించారు. ఈ కళాశాల వ్యవస్థాపకులు కమిటీ వారు ఎంతో మంచి లక్ష్యంతో స్థాపించారు కాబట్టి కళాశాలను పేరు ప్రఖ్యాతలు విద్యార్థులు సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించగా పంచకర్ల సురేష్ ఏంఈఓ హరినాథ్ బాబు అబ్దుల్ ఖయ్యుమ్( హన్ను )బల్ల పద్మావతి బెజవాడ నాగరాజు వాహబ్ ఖాన్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ యర్రా హిమగిరి నాగేంద్రరావు లైబ్రేరియన్ పెరిశెట్టి నాగ రవి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు!!

■ బాల్యవివాహాలను అడ్డుకోవాలి... మత్తుపదార్థాలకు దూరంగా ఉంచాలి ■ ప్రజలకి న్యాయ సహాయం అందేలా కృషి చేస్తాం ■ స్వప్న రాణి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్జీ



**పెద్దపల్లి/ బామ్లా నాయక్ తండా : ఆగస్టు 9 (వార్తాప్రభ ప్రతినిధి)** శుక్రవారం జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా బామ్లా నాయక్ తండా గ్రామంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్జి స్వప్నరాణి హాజరై గిరిజన ప్రజలకు పలు సూచనలను చేశారు. బాల్యవివాహాలను అడ్డుకోవాలి... యువతను మత్తుపదార్థాలకు దూరంగా ఉంచాలి అని తెలిపారు. ప్రజలకి న్యాయ సహాయం అందేలా కృషి చేస్తాం అని అన్నారు. ఆదివాసీల హక్కులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోని గిరిజన యువతకు గిరిజన చట్టాలు హక్కులపైన అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస్, విలేజ్ సెక్రటరీ అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై ప్యాక్స్ ద్వారా అన్ని సేవలు అందించనున్న కేంద్రప్రభుత్వం

■ మడక పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో వెల్లడించిన జేసీ గీతాంజలి శర్మ

**పెడన ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇకపై ప్యాక్స్ ద్వారా అన్ని రకాల సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గీతాంజలి శర్మ అన్నారు. ది నందమూరు విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మడక గ్రామంలో ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంకును శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆమె ప్రారంభించారు. కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్ మనోహర్ అధ్యక్షతన జరిగిన సభలో జేసీ మాట్లాడారు. ప్యాక్స్ ద్వారా జన ఔషధాలు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లుగా వివరించారు. ఇందుకోసం కేడిసిసి బ్యాంకు రుణాన్ని అందిస్తుందన్నారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆదాయ వనరులను పెంచుకునేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నందమూరు సొసైటీకి జిల్లాలోనే ప్రత్యేక స్థానం ఉందని సీఈవో శ్యామ్ మనోహర్ అన్నారు. సొసైటీలు ఆర్థిక బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి బి ఎల్ చంద్రశేఖర్ హెచ్పిసిఎల్ సేల్ ఆఫీసర్ కెవిన్ హితీష్ కేడీసీసీ బ్యాంక్ పెడన బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వెణుతురుమిల్లి సాయిబాబు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు మండల టిడిపి అధ్యక్షుడు సెలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరంప్రసాద్ నందమూరు సొసైటీ మాజీ చైర్మన్ తాతా ఉమా బ్రహ్మ విష్ణు మహేశ్వరరావు సీఈవో యార్లగడ్డ రామ్మోహన్ రావు అఫిషియల్ చైర్ పర్సన్ కాగిత గాయత్రి సహకార ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు జన్యావుల రామాంజనేయులు స్థానిక అధికార పార్టీ నాయకులు మన్నే శ్రీను వేమూరి రాజబాబు మాజీ సర్పంచ్ పరసా రాంబాబు కాకర్లమూడి సర్పంచ్ పరసాలక్ష్మీ కామేశ్వరరావు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పరసా నాగరాజు బీసీ సాధికార కమిటీ రాష్ట్ర నాయకులు జోగి గౌరీ శంకర్ వురివి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు పచ్చదనం - పరిశుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించిన కాలనీ అధ్యక్షులు భేరి




**హైదరాబాద్ ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం ఐదవ రోజు కార్యక్రమం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, 105 నేతాజీ నగర్ కాలనీ లో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథి గా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భేరి రామచంద్రర్ యాదవ్ మాట్లాడుతూ మన ఇల్లు ఎట్లా శుభ్రంగా ఉంచుకుంటామో మన వీధులను కూడా అదేవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన పరిసరాలను శుభ్రం చేసుకోవాలనీ, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ,మురుగునీరు నిలువ ఉంటే దోమలు,ఈగల సంఖ్య పెరిగిపోతుందన్నారు..ఈ దోమల వల్ల విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయి,కాబట్టి మన కాలనీ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన పరిసరాలు మనం శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. మరియు కాలనీ ప్రముఖులు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని వర్షాకాలం సీజనల్ వ్యాధులు డెంగి చికెన్ గున్యా టైఫాయిడ్ మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టూ నీటి నిల్వలను తొలగించాలని, ఇంటింటికి ఫ్రైడే ఫ్రైడే పాటించాలని అవగాహన కల్పిస్తూ నివారణ చర్యలు, నాలాల పైన నీటి గుంటల పైన ఆయిల్ బాల్స్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, ఎండి కమ్మర్ పాషా మరియు కృష్ణ, రాజు, బాలరాజ్ సాగర్, అశోక్, కృష్ణ మేస్త్రి, అంకంరావు మేస్త్రి, సత్యమ్మ, విజయలక్ష్మి, యశోదమ్మ, ఎండి రజియా బేగం, అసోసియేషన్ సభ్యులు కానీ పెద్దలు మహిళలు యువజన నాయకులు మరియు ఎంటోమొలజీ సూపర్వైజర్ విశ్వ ప్రసాద్, మరియుమహేష్, నగేష్, వెంకటయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జా రాఘవయ్య మాస్టారు ఇకలేరు



**గుడివాడ,ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ పరిసర ప్రాంత ప్రజలకు రాఘవయ్య మాస్టారుగా చిరపరిచితులైన సజ్జా రాఘవరావు మాస్టారు(80) శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాఘవయ్య మాస్టారుగా గత ఐదు దశాబ్దాలుగా వివిధ ప్రైవేటు పాఠశాలల్లో వివిధ హోదాల్లో పనిచేసి శుభోదయ విద్యా సంస్థను స్థాపించారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన రాఘవయ్య మాస్టారు కు భార్య, ఇరువురు కుమారులు సజ్జ సునీల్ కుమార్, అనిల్ కుమార్ లు ఉన్నారు. స్థానిక ఆర్టీసీ కాలనీలో గత 8 దశాబ్దాలుగా స్థిరపడ్డ రాఘవరావు మాస్టారు ఎందరికో మార్గదర్శకులుగా ఉన్నారు. రాఘవయ్య మాస్టారు ఇక లేరని తెలిసిన ఆయన శిష్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఆయన మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం రాఘవయ్య మాస్టారు అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నడుపూరులో ఉచిత పశు వైద్య శిబిరం



**పెడన ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం నడుపూరు గ్రామంలో శుక్రవారం నాడు ఉచిత పశువైద్య నిర్వహించారు. పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చీర్ల అనూష పెడన ఏరియా సహాయ సచాలకులు డా.కే బాబురావు మండల పశువైద్య శాఖాధికారి డా.ఎం అల్తాఫ్ హుస్సేన్ గూడూరు మండల పశు వైద్య శాఖ అధికారి విజయకుమార్ జిల్లా పశువైద్య శాఖ అధికారి డా. హరిత ఇతర సహాయకులు టిడిపి నాయకుడు కన్నెపోటి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానంతో ఎంతో సంతృప్తి



**కాకినాడ ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదలకు అన్నదానం చేయడంలో ఎంతో సంతృప్తి దాగివుంద నేవాల జయచంద్ర(చందు)పేర్కొన్నారు. చందు తల్లి నేవాల అప్పలనర్స 4వ వర్ధంతి సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరచిన అన్న జనార్ధన్ కేరేజ్ ద్వారా 790వ రోజు కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు చేస్తున్న సేవాకార్యక్రమాలు పట్ల ఆకర్షితుడనై నేడు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. సుబ్బు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా నిరంతరాయంగా 790రోజులు అన్నదానం కొనసాగుతోందని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శుభకార్యాలు, పుట్టిన రోజులు,తదితర ప్రత్యేక కార్యక్రమాల సందర్భంలో ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవలు అందించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో చందు కుటుంబ సభ్యులు తారాకృష్ణ,కందుల సత్యవేణి,కందుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కే.యం. ప్రతాప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం సభ్యులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ వార్డ్ -1 శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ...సభ్యులంతా కలిసి ఐకమత్యంగా ఉండాలని, తమ తమ సెలూన్ షాపులను సజావుగా నడుపుకోవాలని, వారు ఏర్పాటు చేసుకున్నటువంటి హద్దులను అతిక్రమించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడిల వెంకటేష్ నాయ, చైర్మన్ ఇవి. నారాయణ నాయి, అధ్యక్షులు ఎం. సాయినాయి, ప్రధాన కార్యదర్శి వి. రమేష్ నాయి, కోశాధికారి నరేష్ నాయి, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.రవి నాయి, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీను నాయి, కె.వెంకటయ్య నాయి, ఉపాధ్యక్షులు ఎస్.పవన్ కుమార్ నాయి, సలహాదారులు కాశయ్య నాయి,నాగయ్య నాయి,కృష్ణనాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో 214వ ఉచిత వివాహం.

## యువసేన అధ్యక్షుడు, సంఘ సేవకులు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా.



**హైదరాబాద్ /ఎల్బీనగర్, ఆగస్టు9(వార్తప్రభ):** హైదరాబాద్ కొత్తపేట డివిజన్ పరిధిలోగల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈరోజు 214వ ఉచిత వివాహం మొగుళ్ళపల్లి యువసేన అధ్యక్షుడు ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో దివ్యాంగులైన శివకుమార్,ధనమ్మల వివాహం గాయత్రి వేద పండితులు శ్రీ కాలభైరవ స్వామీ చేతుల మీదుగా హిందు సాంప్రదాయ పద్దతిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఆయన మాట్లాడుతూ..ఒక పేద వారి వివాహానికి సకలం సమకూరుస్తూ వివాహం చేయడం కోటి జన్మల పుణ్యమని అన్నారు.ఈ వివాహానికి అందరూ ఆహ్వానితులే అని ఆహ్వానం పలికారు.

# కార్మికరాజ్య భీమా వైద్యశాలకి సొంత భవనం లేక ఇక్కట్లు

### – సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట ఆగస్టు 9 (వార్తప్రభ)** పట్టణం, యస్.జి.యస్ కాలేజీ ఎదురుగా అద్దె భవనంలో కార్మికుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈయస్ఐ (కార్మికరాజ్య భీమా) వైద్యశాల ఉంది.జగ్గయ్యపేట ప్రాంతంలో భారీ,మధ్య,చిన్న తరహా పరిశ్రమలు మరియు పది మందికి మించి పనిచేస్తున్న మరియు ట్రాన్స్ పోర్ట్ రంగాలలో కలుపుకుని సుమారు పదిహేను నుండి ఇరవై వేల మధ్యలో కార్మికులు పనిచేస్తున్నారు.కార్మికులు ఇంత భారీగా ఉన్న ఈ ప్రాంతంలో కార్మికుల ఆరోగ్యాల కాపాడుకోవడం కోసం ప్రభుత్వం ఈయస్ఐ హాస్పిటల్ ని ఏర్పాటు చేసింది.కానీ ఇప్పటికే అద్దె భవనంలో హాస్పిటల్ ని నిర్వహించడం మూలానా పలు ప్రాంతాలకు హాస్పిటల్ ని అద్దె కట్టలేకనో,ఓనర్స్ ఖాళీ చేయమనడంతో కార్యాలయాని పలు ప్రాంతాలకు మార్చడం జరిగింది.ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈయస్ఐ వైద్యశాలకు కనీసం ప్రభుత్వం స్వంత స్థలాని కేటాయించకపోడం దారుణమని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు.కర్మాగారాల యాజమాన్య పెద్దలు జగ్గయ్యపేట కి అది చేసాము ఇది చేసామని గొప్పలు చెప్పడమే తప్పా కార్మికుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈయస్ఐ హాస్పిటల్ కి ప్రభుత్వం కాని,యాజమాన్యాలు కాని స్థలం కేటాయించి,పక్కా భవనాని ఏర్పాటు చేయకపోవడం పట్ల కార్మికులంటే వీరికి చిన్నచూపేన్నని పత్రికా ముఖంగా ఆయన విమర్శించారు.ఇప్పటికైన కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈయస్ఐ (కార్మికరాజ్య భీమా) వైద్యశాలకి స్థలం కేటాయించి,పక్కా భవనాని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాని,కర్మాగారాల యాజమాన్యాల వారిని పత్రికా ముఖంగా కోరారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**వలిగొండ:ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు మంగ వినయ్ (25) అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు శుక్రవారం గ్రామానికి చెందిన గోళ్ల పెద్ద భిక్షం ఒక క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బెలిదే నాగేశ్వర్,గోళ్ల అవినాష్,పాలెర్ల మహేష్,గోళ్ల ప్రవీణ్,మైసోళ్ల వెంకటేష్,గోళ్ల నవీన్,గోళ్ల శ్రీనివాస్,గోళ్ల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థి పుట్టిన రోజు వేడుక




**పోడూరు:ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** పాఠశాలలో పుట్టిన రోజుని జరుపుకోవడం సంతోషదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లా బత్తుల సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం చింతల గురువు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థి వనం నవదీప్ పుట్టిన రోజుని కుటుంబ సభ్యులు శుక్రవారం జరిపారు. కేక్ కట్ చేయించి,విద్యార్థులకు స్వీట్స్ పంచి, ఆనందాన్ని పంచుకున్నారు. ఇటీవలే ప్రభుత్వం పుట్టిన రోజులు,ప్రతీ కుటుంబ వేడుకలు, ఇతర సందర్భాలైన వివాహాలు, వివాహ వార్షికోత్సవాలు, ప్రమోషన్లు, పదవీ విరమణలు, స్థానిక పండుగలు వంటి వాటిని 'శుభ దిన్ (తిధి)భోజన్' కాన్సెప్ట్ తో ప్రభుత్వ పాఠశాలల్లో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ పాఠశాల పిల్లలతో ఆ కుటుంబం ఆనందాన్ని పంచుకోవడం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కాన్సెప్ట్ ద్వారా, పాఠశాల పిల్లలకు అదనపు ఆహార పదార్థాలను మాత్రమే కాకుండా సామాజిక బంధం యొక్క అలవాట్లను మరియు సమాజ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను తెలిపేందుకు ప్రవేశ పెట్టిందని సూర్య కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు వి.బాలాజీ,విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

### –ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

### –జి.ఒ నంబర్ 77 రద్దు చేయాలి – ఎస్ఎఫ్ఐ






**మైలవరం ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైలవరం పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా స్థానిక వేములూరు వెంకటరత్నం జూనియర్ కళాశాల నుంచి టౌన్ ప్రధాన కూడలి వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు అనంతరం గాంధీ గ్రంథాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనేది దేశవ్యాప్తగా ఉన్న విద్యార్థుల సంఘం అనీ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాలు చేయడం ద్వారా ఆ సమస్యలు కోసం నిరంతరం ఎస్ఎఫ్ఐ నిలబడి పోరాటం చేస్తుంద న్నారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇవ్వాలని,యూనివర్సిటీలో 5 వేలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి సంబంధించిన సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని,సంక్షేమ హాస్టల్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని, జాతీయ స్థాయిలో కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వల్ల కేంద్ర ఆధిపత్యం చెలాయించే విధంగా ఉందన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పేర్కొన్నారు. ఉద్యమాలు చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు.దీనిపై జాతీయ స్థాయిలో కూడా ఎస్ఎఫ్ఐ పోరాటం చేయాలని అన్నారు.ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేసి తరగతులు నిర్వహించాలని,హనర్స్ డిగ్రీ విధానాన్ని రద్దు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం చాలని మెస్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చరణ్, మధు, ఊహనబి, భావన, మధు, మయాంక్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ విద్యుత్ వాడకం సామాజిక నేరం- కమల కుమారి

### విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.8.60 లక్షలు అపరాధ రుసుము వసూలు



**జి.కొండూరు:ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్రమ విద్యుత్ వాడకం సామాజిక నేరమని ఏపిసిపిడిసిఎల్ విజయవాడ రూరల్ డివిజన్ విజిలెన్స్ డిఈ కమల కుమారి పేర్కొన్నారు.జి. కొండూరు సబ్ స్టేషన్ సమీపంలోని ఓ ప్రైవేటు భవనం ఆవరణలో విజయవాడ రూరల్ డివిజన్,మైలవరం సబ్ డివిజన్,జి.కొండూరు సెక్షన్ కు సంబంధించి ఆపరేషన్ డిఇ జి. బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇన్సెంటివ్ ఇన్స్పెక్షన్ జరిగింది.ఈ సందర్భంగా కమల కుమారి మాట్లాడు తూ నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాల నుంచి ఏపిసిపిడిసిఎల్ కు చెందిన సుమారు 100 మంది సిబ్బంది 40 బృందాలుగా విడిపోయి అక్రమ విద్యుత్తు, అదనపు లోడు వాడకం తదితర అంశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ తనిఖీ బృందాలు 3160 గృహాలను సందర్శించిన అదనపు లోడ్ వాడుతున్న 331 సర్వీస్ లను గుర్తించడం జరిగిందని, అదనపు లోడు వాడుతున్న వినియోగదారుల నుంచి రూ. 8,60,000 లు అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఆమె వెల్లడిం చారు.అదనంగా విద్యుత్ వాడకం వల్ల 430 కిలోవాట్ల విద్యుత్ భారం పడుతుందని, ఎవరైనా అక్రమముగా విద్యుత్తును వాడిన వారిపై చట్టపరమై న చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.అదనపు లోడు ఆడేవారు రెగ్యులరైజ్ చేసుకోవాలని విద్యుత్ వినియోగదారులకు సూచించారు.జి.బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర సర్కార్ ప్రవేశపెట్టిన సోలార్ సూర్య ఘర్ పథకం కింద 3 కిలోవాట్స్ వరకు , రూ. 78 వేలు సబ్సిడీ తో సోలార్ విద్యుత్తు కనెక్షన్ ను ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే వినియోగదారులకు ఈ పథకం మంజూరు చేస్తునట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఏడిఈ సుధాకర్, జగ్గయ్యపేట ఏడిఈ జె.శ్రీనివాసరావు, నందిగామ ఏడిఈ వి.రమేష్ బాబు, జి.కొండూరు ఏఈ సిహెచ్.రామ మోహన్ రావు, లైన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శీలం అశ్విని కుమార్ పుట్టినరోజు వేడుకలు

### మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కోడూరు మండల జనసేన పార్టీ నేతలు.



**కోడూరు, ఆగస్టు 9 (వార్తా ప్రభ)** అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్విని కుమార్ జన్మదిన వేడుకలను కోడూరులో కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన కేకును జనసేనపార్టీ నేతలు కట్ చేసి అశ్విని కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.సార్వత్రిక ఎన్నికల్లో అశ్విని కుమార్ ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేశారని పార్టీ నేతలు కొనియాడారు. అనంతరం ప్రధాన సెంటర్లో ప్రజలకు మిఠాయిలు పంచారు.మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, జరుగు ఆదినారాయణ, రెడ్రూతు కృష్ణ బాబు, కోట రాంబాబు, కూరాకుల చంద్రశేఖర రావు,ఎర్రంశెట్టి దామోదర్ రావు, పూతబోయిన కరుణ్ కుమార్, పూతబోయిన సీతారత్నం సాయిబాబు, కొల్లి వెంకటేశ్వరరావు, జరుగు పోతురాజు, కాగిత రామారావు, గుడివాక నరహరి, కోట సాయి, తండు గంగాధర్, కడవకొల్లు మల్లి, కడవకొల్లు శ్రీనివాసరావు, అప్పికట్ల వినోద్, జరుగు లక్ష్మణ,గోనె వేణు గోపాల్ రావు తోపాటు పెద్ద సంఖ్యలో జనసేన నేతలు పాల్గొన్నారు. జరుగు వాని పాలెం జనసేన యూత్ ఆధ్వర్యంలో మండలి బుద్ధ ప్రసాద్ అల్లుడు శీలం అశ్విని కుమార్ జన్మదిన వేడుకలను జరుగువానిపాలెం జనసేన యూత్ ఆధ్వర్యంలో జరుగు వాని పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును స్థానిక పార్టీ నేతలు కట్ చేశారు. ఎర్రం శెట్టి దామోదర్ రావు, అప్పికట్ల అంకబాబు, జరుగు పోతు రాజు,జరుగు లక్ష్మణ, జరుగు ఆదినారాయణ,దాసరి పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు జనసేన నేతలు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ



**తిరుపతి :ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. మొదటిసారి సందర్శనకు వచ్చిన జిల్లా అధికారులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వారికి వివరించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, శాంతి భద్రతల అంశాలను అధికారులతో చర్చించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు డైకిన్ పరిశ్రమను అధికారులు సందర్శించారు. జిల్లా అధికారుల వెంట స్థానిక పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్ నాయకులు మాదు వసంతరావు మృతి



**కంకిపాడు ఆగస్టు 9 (వార్తా ప్రభ, ప్రతినిధి)**సీనియర్ వైసీపీ నాయకుడు, గౌడ సంఘం, బీసీ సీనియర్ నాయకుడు మాదు వసంతరావు శనివారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీలకు అతీతంగా అందరితో సఖ్యతగా నవ్వుతూ పలకరించే మాదు లేరనే వార్త వినగానే ప్రతి ఒక్కరు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వామపక్ష భావాలతో అంచెలంచెలుగా ఎదిగి ఏ పార్టీలో ఉన్న తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకొని, ఏ పదవిలో ఉన్న వివాదరహితంగా ఉండేవారు. ఆయన మృతి చెందటం గౌడ సంఘం పెద్ద దిక్కున కోల్పోయిందని, సంఘం నాయకులు పలువురు బీసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, వైసిపి మాజీ మంత్రి జోగి రమేష్, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, వైసీపీ నాయకులు దేవినేని గౌతమ్, దేవ భక్తుని చక్రవర్తి, నత్త వెంకటేశ్వర్రావు, రాజు , రమేష్ చిట్టూరి కోటయ్య, టిడిపి నాయకులు యలమంచిలి కిషోర్ బాబు,అనే ధనయ్య, బండి నాంచారయ్య, కొండవీటి శివయ్య, బోర్ర వెంకట్ సిపిఎం, సిపిఐ నాయకులు మృతదేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నాగ సత్యమ్మ అమ్మవారి కి గాజులతో అలంకారం



**జగ్గయ్యపేట ఆగస్టు 9 (వార్తప్రభ)**విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మైనింగ్ క్వార్టర్స్ సమీపంలో కల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి కి గాజులతో అలంకారాన్ని నిర్వహించారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని వి ఎస్ పి ఉద్యోగ ప్రముఖులు జే వి ఎస్ డి ప్రసాద్ ,లక్ష్మీ దంపతుల ద్రవ్య సహాయంచే అమ్మవారికి గాజుల అలంకారాన్ని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి పంచామృతఅభిషేకాలను ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగప్రముఖులు మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పిల్లల సంరక్షణ తల్లిదండ్రుల భాద్యత -సిడిపివో కె.పుష్పలత


### జి.కొండూరులో బాల్యవివాహాలు, సంరక్షణపై తల్లిదండ్రులకు అవగాహన




**జి.కొండూరు:ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**పిల్లల సంరక్షణ తల్లిదండ్రుల భాద్యత అని సిడిపివొ కె.పుష్పలత అన్నారు.స్థానిక బిసి బాలుర వసతి గృహంలో ఐ సి డి ఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపివొ పుష్పలత ఆధ్వర్యంలో, జి కొండూరు సెక్టార్ సూపర్వైజర్ డి.జోజి కటాక్షం పర్యవేక్షణలో బాల్యవివాహాలు, హక్కులు,సంరక్షణ పై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు సిడిపివొ పుష్పలత, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు,జిల్లా బాలల పరిరక్షణ విభాగం (ఐసిపిఎస్) వి.దుర్గా రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపివొ పుష్పలత మాట్లాడుతూ పిల్లల సంరక్షణ తల్లిదండ్రులు ఇరువురు బాధ్యత తీసుకోవాలన్నారు.ఒకప్పుడు ఇంటిపట్టునే ఉండి మహిళలు పిల్లల బాధ్యతలను చూసుకుంటే మగవారు మాత్రం సంపాదనపై దృష్టిపెట్టేవారు. అయితే ప్రస్తుతమున్న పరిస్థితుల్లో పిల్లల బాధ్యతల నిర్వాహణలో తల్లిదండ్రులు ఏమాత్రం శ్రద్ధ చూపించకపోయినా వారి భవిష్యత్తు జీవితాన్ని సక్రమమార్గంవైపు తీసుకువెళ్ళటంలో ఆటుపోట్లను చవిచూడాల్సి వస్తుంద న్నారు.ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. దుర్గారావు మాట్లాడుతూ లింగ వివక్షతపై అవగాహన కల్పించా రు.ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్ అండ్ ఆర్ డి భారతి, వివిధ గ్రామాల నుంచి సర్పంచ్ లు,వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు,ఎం ఎస్ కె లు, తల్లులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

**ఎల్.బి.నగర్,ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**అమనగల్, కడ్తాల్ మండల పరిధిలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో చెంచు సేవా సంఘం ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరైయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు. ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకుడు మండ్లి. రాములు,ఆదివాసి ప్రజలతో కలిసి ఎమ్మెల్యే కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎం.పి.ఓ వినోద్, ఏ.ఓ అరుణ కుమారి మరియు మాజీ ప్రజాప్రతినిధులు. పార్టీ నాయకులు.కె.ఎన్.ఆర్ యూవసేన నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి.. ప్రజలంతా సుఖ సంతోషాలతో వుండేలా దీవించమ్మా!

## గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవాల్లో పాల్గొన్న సోమిరెడ్డి. మేళతాళాలతో ఆహ్వానం పలికిన ఆలయ కమిటి సభ్యులు.




**పొదలకూరు ఆగష్టు 09 (వార్తాప్రభ)** గంగమ్మ తల్లి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలపై వుండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం పొదలకూరు పట్టణంలోని శివాలయం వీధిలో కొలువైయున్న భక్తుల కొంగు బంగారం శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఆయన్ను మేళ తాళాలతో ప్రత్యేక ఆహ్వానం పలికారు. తొలుత అమ్మవారి ఆలయంలో సోమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గంగమ్మ తల్లి దయతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి నదులన్నీ జలకళ సంతరించుకున్నాయన్నార శ్రీశైలం డ్యామ్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు అన్నీ నిండుగా వున్నాయన్నారు. గోదావరి ప్రాజెక్టులు కూడా జలకళ సంతరించుకున్నాయన్నారు. రిజర్వాయర్ల నిండా నీరు చేరడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ గుండె బాధతో నిండిపోయిందని ఎద్దేవా చేశారు. మొన్నటి దాకా చంద్రబాబు నాయుడు కరువు కవల పిల్లలని మాట్లాడుతూ వచ్చారని ఇప్పుడు ఆయన కోరిక తీరలేదని గుర్తు చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు 8 వేలు క్యూసెక్కులకు మించి నీరు రావడం లేదన్నారు. ఈ విషయం గురించి తాను అసెంబ్లీలో ప్రస్తావించగా నేడు ప్రవాహం 11 వేల క్యూసెక్కులు దాటిందన్నారు. నీటి సమస్యల పరిష్కారానికే నదుల అనుసంధానంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారన్నారు. దీనిపై ఆయన నీతి ఆయోగ్ సమావేశంలోనూ మాట్లాడారని అన్నారు. నదుల అనుసంధానం అత్యంత ప్రాధాన్యమైన అంశమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని సీఎం వివరిం చినట్లు తెలిపారు. గతంలో నీళ్లు అందుబాటులో ఉండి కూడా పొదలకూరు మండలంలో 12 వేల ఎకరాలు బీడు పెట్టించారని మండి పడ్డారు. గత ప్రభుత్వ పెద్దలు రైతు ప్రయోజనాల గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు బాగా పండి రైతులు రైతు కుటుంబాలన్నీ సంతోషంగా ఉండాలని గంగమ్మ తల్లికు మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు ఆలయ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సోమిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# వాడవాడలా బీసీ మండల్ దివస్ విజయోత్సవాలు

## మండల్ డే (బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధనా దినం) ను ఘనంగా నిర్వహించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో ఏడో తారీఖు నుండి మండల్ దివస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జేబీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల నియామకాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మండల్ కమిషన్ సిఫార్సులను 1990 ఆగస్టు 7వ తేదీన అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ అమలు చేయాలని నిర్ణయించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజును ప్రతి ఏటా మండల్ డే గా దేశవ్యాప్తంగా బిసి సంఘాలు జరుపుకుంటున్నాయన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా మాత్రమే అమలు చేస్తుందని ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆరోపించారు. మిగిలిన సిఫార్సులను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ చైర్మన్ బిపి మండల్ యాదవ్ ను ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రాయుడు, ఉపాధ్యక్షులు యండికుమార్ పాషా, బాల్రాజ్ సాగర్, మంగలి సత్యమ్మ, రాజు గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, వడ్డే సంఘం రాజు, కృష్ణ పద్మశాలి, ఎస్.కె మైకప్, కరీం భాయ్, రాఘవేంద్ర చారి, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో వీధి శునకాల వీరంగం

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు
## శునకాల కాటుకు బలి అవుతున్న స్థానిక ప్రజలు
## ప్రాణాలు పోతే తప్ప పరిష్కారం చూపించరా అంటూ స్థానికులు ఆవేదన
## మున్సిపల్ అధికారులకు పలుమార్లు ప్రజలు చెప్పిన పట్టించుకోని తీరు
## ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న ప్రజలు




**తొర్రూర్ ఆగస్టు 9 (వార్తా ప్రభ)**పట్టణ కేంద్రంలో వీధి శునకాల వీరంగంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కానీ స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం చీమకుట్టనట్టు వ్యవహరించడం గమనర్హం. పట్టణంలో రాత్రి వేళలో బయటికి వెళ్లాలంటే, పెద్దలు పిల్లలు వీధి శునకాల, దాడికి గురికాక తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పలు వార్డులలో వీధి శనకాలు రాత్రింబగులు గుంపులు గుంపులుగా తిరుగుతున్న, అధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వం అనిమల్ బర్త్ కంట్రోల్ క్లినిక్ ను అంగడి ప్రాంతంలో నిర్మించి వీధి శనకాలను నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని కంట్రోల్ చేయాలని, క్లినిక్ ను ఏర్పాటు చేస్తే, ప్రస్తుతం మున్సిపల్ అధికారులు మాత్రం, ఆ సెంటర్ నే మూసివేసి, శునకాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా, ఉండడం విశేషం. స్థానిక వీధుల్లో వీధి శనకాలు, విచ్చలవిడిగా, తిరుగుతున్న అటు వార్డ్ ఆఫీసర్లు గాని ఇటు కమిషనర్ గాని, కౌన్సిలర్ గాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం" కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా" వ్యవహరించడం చర్చనీ అంశంగా మారింది. ఈ వీధి శునకాల అంశాన్ని అధికారులకు ప్రజలు పలు మార్లు విన్నవించిన, పట్టించుకోకపోవడంతో, పట్టణ ప్రజలు వీధి శునకాలతో దినదిన గండంగా జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. శునకాల దాడిలో ప్రాణాలు పోతే తప్ప పరిష్కారం చూపించరా అంటూ మున్సిపల్ అధికారులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి తొర్రూర్ మున్సిపల్ అధికారుల తీరుపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకొని, వీధి శునకాల భారీ నుండి స్థానికులను కాపాడాలని కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ శిఖర కలశ సంప్రోక్షణ

## కుంభాభిషేకం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు
## భక్తులతో కటకటలాడిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం




**చంద్రగిరి :ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్మాత, సత్య ప్రమాణాలకు నెలవై, చంద్రగిరిలో వెలసిన గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ నూతన పునః మహా కుంభాభిషేకంలో ప్రధాన ఘట్టమైన ఆలయ శిఖర కలశ స్థపన పవిత్రమైన వేద ఘోష మధ్య శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధా రెడ్డి దంపతుల చేతుల మీదుగా రిత్వికులు నిర్వహించారు. మొదటగా గణపతి పూజతో మూడవ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచగవ్య పూజ మార్జన్యాలు, కలాన్యసాలు నిర్వహించారు. ఎమ్మెల్యే నాని సాంప్రదాయ దుస్తులను ధరించి తలపాగా చుట్టుకుని తన సతీమణి సుధా రెడ్డి, తనయుడు వినీల్ సాయి, ఆలయ కమిటీ అధ్యక్షులు మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి చంద్రగిరి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు గౌస్ బాషా, సక్కురి ధనంజయ రెడ్డి, కార్యనిర్వహణాధికారి పుట్టా రామకృష్ణారెడ్డి, మరియు నాయకులు, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు, వెంట రాగా మంగళ వాయిద్యాలు, పంబల మేళాలతో, ఓం శక్తి నామస్మరణ నడుమ, కిలారింపులతో కలశాన్ని ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ నిర్వహించి, గర్భాలయ గోపుర శిఖరం పైన ప్రతిష్టింపజేసి సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలో ఉంచిన వాస్తు దోష సకల దేవతల ఆకర్షణ, దిష్టి దోష నివారణ, నవగ్రహ దోష నివారణ, శాంతి ఆకాంక్ష పంచలోహ రేకుల యంత్రాలను పూజాధి ద్రవ్యాలతో పాటు తీసుకుని వెళ్లి శిఖరంలో ప్రతిష్టింపజేశారు. మూడు రోజులపాటు మండపంలో మంత్ర ఆరాధనలో ఉంచిన సహ సహస్ర కలశాలను ఎమ్మెల్యే నాని కుటుంబ సభ్యులతో పాటు కంకణదారులైన భక్తులు అమ్మవారి నామ ఘోషల మధ్య ఆలయ గోపుర శిఖరం పైకి తీసుకుని వెళ్లి నూతన కలస స్థాపిత, శిఖరంకు గట్టాభిషేకం నిర్వహించారు. పవిత్ర కర్పూర నీరాజనం సమర్పించారు. మహా మూల మంత్రాలతో మూడు రోజులపాటు యాగశాలలో నిర్వహించిన హోమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతుల చేతుల మీదుగా అగ్నిహోత్రునికి పూర్ణాహుతి సమర్పింపజేశారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ నూతన శిఖర కలశ సహిత యంత్ర స్థాపన మహా కుంభాభిషేక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నాని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మహిమాన్వితమైన "మూ కార,"ఎ"కారాల అమ్మ మూలస్థాన ఎల్లమ్మ సర్వజనులకు సుఖ సంతోషాలు కలిగించాలని, రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే నాని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. చారిత్రాత్మకమైన అమ్మవారి ఆలయం తమ చేతుల మీదుగా మహా కుంభాభిషేకం జరుపుకోవటం తన పూర్వజన్మ సుకృతమని ఆయన అభిప్రాయపడ్డారు. అమ్మవారి సన్నిధిలో ఉన్న ఈ ప్రాంత ప్రజలందరూ ఎంతో అదృష్టవంతులుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతో పాటు వేలాదిమందిగా భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యదీక్ష అమోఘం:శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నూతన కుంభాభిషేక మహోత్సవంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు చూపిన కార్యదీక్ష అమోఘం అని రుత్వికుల తో పాటు పలువురు ప్రశంసించారు. ఉత్సవానికి ప్రారంభం ముందు నుంచి ముగిసే వరకు అన్ని తానై పాల్గొనటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఎన్ని పనులు ఉన్నా అమ్మవారి కార్యక్రమమే ప్రధానమని ఎంచి కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే పాల్గొన్నారని, అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని అందరూ ప్రశంసించారు. ఒక్క పిలుపుతో వేలాదిమందిగా తరలిరావడం చిన్న లోటు కూడా లేకుండా ఘనంగా మహాకుంభాభిషేక ఉత్సవాలు నిర్వహించటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

# లవంగం నీటిని అలవాటు చేసుకోండి.. ప్రయోజనాలు తెలిస్తే అసలు వదిలిపెట్టరు..



లవంగాలలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల, ఇవి దగ్గు, జలుబు మొదలైన వాటిని నివారించడంలో కూడా సహాయపడతాయి. సాధారణ లవంగం నీరు వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో చూద్దాం: లవంగం నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. లవంగాలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి లవంగాలతో కూడిన నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచడంలో మేలు జరుగుతుంది. చాలామంది పంటినొప్పితో బాధపడుతూ ఉంటారు. భోజనం చేసిన తర్వాత లవంగం నీటిని తాగడం వల్ల అసిడిటీతో పోరాడవచ్చు, గ్యాస్ మరియు ఉబ్బరాన్ని నివారించవచ్చు మరియు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భోజనం చేసిన గంట తర్వాత లవంగం టి తీసుకోవడం వల్ల ఎసిడిటీ, మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. అటువంటివారు లవంగం టీ తాగడం వల్ల లేదా లవంగాలను నమలడం వల్ల పంటినొప్పి తగ్గడంతో పాటు నోటి దుర్వాసన కూడా దూరం అవుతుంది. లవంగాలు ఎముకలు మరియు కండరాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి మరియు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నోటి దుర్వాసన చాలా మందికి ప్రధాన సమస్య. నోటి దుర్వాసన ఉన్నవారు కొద్దిగా లవంగం నీటిని తాగడం వల్ల నోటి దుర్వాసన తొలగిపోతుంది. బరువు తగ్గాలనుకునే వారికి లవంగం నీరు మంచిది. లవంగాలు శరీరంలోని టాక్సిన్లను తొలగించి చర్మం మృదువుగా ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి.

# ఇంట్లో బంగారాన్ని ఎక్కడ పెడితే బాగా కలిసి వస్తుంది..



బంగారానికి మగువలకు ఎంతో అవినాభావ సంబంధం ఉంది. బంగారం అంటే లేడీస్‌కి చాలా ఇష్టం. ఇంట్లో ఎంత బంగారం ఉన్నా.. మహిళలు ఇంకా ఇంకా కొంటూనే ఉంటారు. బంగారం కొని ఇంట్లో పెడితే సరిపోదు. ఆ బంగారం పెట్టే ప్లేస్ కూడా అనుకూలంగా ఉండాలని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. బంగారం పెట్టే ప్లేస్ కూడా సరైన దిశలో ఉంటే.. బంగారంతో లాభాలు పొందవచ్చని అంటున్నారు. బంగారాన్ని ఇంట్లో సరైన ప్రదేశంలో ఉండం వల్ల.. బంగారానికి మగువలకు ఎంతో అవినాభావ సంబంధం ఉంది. బంగారం అంటే లేడీస్‌కి చాలా ఇష్టం. ఇంట్లో ఎంత బంగారం ఉన్నా.. మహిళలు ఇంకా ఇంకా కొంటూనే ఉంటారు. బంగారం కొని ఇంట్లో పెడితే సరిపోదు. ఆ బంగారం పెట్టే ప్లేస్ కూడా అనుకూలంగా ఉండాలని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. బంగారం పెట్టే ప్లేస్ కూడా సరైన దిశలో ఉంటే.. బంగారంతో లాభాలు పొందవచ్చని అంటున్నారు. బంగారాన్ని ఇంట్లో సరైన ప్రదేశంలో ఉండం వల్ల.. సంపద, సౌభాగ్యాలు పెరుగుతాయట. మరి వాస్తు శాస్త్రం ప్రకారం బంగారం ఎక్కడ పెట్టాలో.. ఏ దిశలో పెడితే ఇంటికి మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో నైరుతి దిశలో బంగారు ఆభరణాలను ఉంచాలి. ఈ దిశలో బంగారం, బంగారు ఆభరణాలు ఉంచితే చాలా మంచిది. బంగారం కొనడం కూడా పెరుగుతుంది. అయితే బంగారం కానీ బంగారు ఆభరణాలు కానీ వాయువ్య మూలలో మాత్రం అస్సలు ఉంచకూడదని వాస్తు శాస్త్రం చెబుతుంది. అదే విధంగా బంగారు ఉంచే గది పసుపు రంగులో ఉంటే మరింత మంచిదట. అయితే ఒక వేళ మీరు బంగారాన్ని అల్మరాలో ఉంచాలి అనుకుంటే ఉత్తర దిశలో ఉంచవచ్చు. ఎందుకంటే డబ్బు, బంగారాన్ని ఉత్తర దిక్కులో ఉంచడం వల్ల బాగా అనుకూలిస్తుంది.

# ఘనంగా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అడ్డగూడూర్: ఆగస్టు 9 (వార్త ప్రభ)**అడ్డగూడూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,మాజీ యంపిటీసి బోడ వెంకటయ్య, బిఆర్ఎస్ మండలనాయకులు ,బాలెంల బాబు మహాజన్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులుపయ్యావుల రమేష్,మాజీ సర్పంచ్ వెంపర్ల నర్సిరెడ్డి,బిఆర్ఎస్ వై పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్, డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి క్రిష్ణ,మందుల కిరణ్,ఆసర్ల మహేందర్,బాలెంల బాబు,బాలెంల పరుశరాములు, బాలెంలనరేందర్,పోన్నాల నవీన్ కుమార్,మారోజు వెంకన్న,కూతాటి గణేష్,చిగుళ్ళ వీరయ్య, ఇటికాల ఆంజనేయులు,కొలుగూరివెంకన్న,మందుల కిరణ్,కమ్మంపాటి విష్ణు,బాకి చంటి,బాకి సురేష్,మందుల చిన్న కిరణ్,మందుల విజయ్,ఇరుగు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం వాతావరణపు ఆభరణం!!

■ మొక్కలు నాటడం.. సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత ■ భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందిద్దాం ■ డాక్టర్ జె.కిషన్ ఓజా, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 9 (వార్తాప్రభ ప్రతినిధి)**పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణపు ఆభరణం అని అభివర్ణించారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జె.కిషన్ ఓజా. ఈ మేరకు శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.సి.సి. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ..... మొక్కలు నాటడం.. సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందిద్దాం అని పిలుపునిచ్చారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి కూడా వారు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చగా మరియు అందంగా ఉంచుతామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, లెక్చరర్లు సుబ్బారావు, అజయ్ కుమార్, నరేష్, రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ను సత్కరించిన వార్డు మెంబర్ గౌరీ ప్రసాద్ దంపతులు



**విన్నన్నపేట ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణిని టిడిపి యువ నాయకులు మురుగుల ప్రసాద్ వార్డ్ మెంబర్ గౌరీ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టు శాలువాతో పుష్పగుచ్చాలతో ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం ఆరోగ్యం డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై చర్చించారు.

# రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ సాక్షిగా చీకట్లో రాజ్యోన్మాదం



**ఎమ్మిగనూరు ఆగస్టు 9 వార్త ప్రభ**ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం నందు డా " బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ,పూలమాల వేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ బెజవాడ నడిబొడ్డున డా " బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి పేరును అంబేద్కర్ సాక్షిగా ఏపీ సీఎం చంద్రబాబు ప్రోద్బలం తో పచ్చమూకలు చీకటిలో దాడి చేసి శిలాఫలకాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్,మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్, ఎల్ఐసి ప్రభాకర్,నందవరం మండలం జడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి,భాస్కర్ (మాజీ జెడ్పిటిసి),రవి,ముత్తు,సందీప్, భరత్,సైమన్,శాంతిరాజ్,వైయస్ఆర్ రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి ఎన్.ఎండి. షరీఫ్, మహబూబ్ బేగ్,సయ్యద్ చాందు,మన్సూర్ భాష, రవికుమార్, జస్వంత్, ఆసిఫ్, ఫయాజ్, ఉబేద్, నాసిర్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

## –శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 9 (వార్తాప్రభ)**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు వద్ద నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో డీసీ కృష్ణయ్య,డీసీ మోహన్ రెడ్డి,కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఏ ఎం ఓ హెచ్ మమత తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటి, చెరువు లో దోమల లార్వా నిర్మూలన కై ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ ను వేసి,దోమల నివారణ అవగహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది అని, మొదటి రోజు వ్యర్థాల తొలగింపు రెండవ రోజు దోమల నివారణ,మూడవ రోజు చెరువుల సంరక్షణ, నాల్గవ రోజు నాలల క్లినింగ్, ఐదవ రోజు వన మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,కాలనీ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి,దోమల నిర్వహణకు చర్యలు తీసుంటామని, చెరువులను సంరక్షణ కార్యక్రమలు,నాలల క్లినింగ్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చెప్పటి కాలనీ లను సుందర శోభిత వనంలుగా తీర్చిదిదిద్దుతాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు,కాలనీ లు ఆదర్శవంతమైన,సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని,అందరి సమిష్టి కృషి తో, అందరి భాగస్వామ్యం తో మన ప్రాంతలను అభివృద్ధి పరుచుకోవాలని,అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు మరియు కూలర్ లో వారంలో ఒకసారి పూర్తిగా నీళు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు మరియు దోమల నివారణకు సాధ్యమవుతుంది అని అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా,మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు, తమ పరిసరాల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని,సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి–వాటిని కాపాడాలిఅని,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని,మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని,మొక్కలు నాటాడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు, యు.బి.డి డైరెక్టర్ శ్రీనివాసరావు,మేనేజర్ రఘువీర్ రెడ్డి,ఎస్ఆర్ పి సత్యనారాయణ,ఎంటమాలజీ సూపర్ వైజర్ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రక్షణ కరువు

## – బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**: కొత్తగూడెం మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ కరువైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో పారిశుధ్య కార్మికురాలిగా విదులు నిర్వహిస్తూ మంచినీరు అనుకొని దోమల మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బత్తుల ఓదెమ్మ ను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కార్మికుల ప్రాణాల మీదకు వస్తుందని అన్నారు. దోమలకు కొట్టాల్సిన మందును మంచినీళ్ళ బాటిల్ లో పోసి ఇవ్వడమేంటని ప్రశ్నించారు?. ఘటన జరిగిన తర్వాత రెండు గంటలు అయినా కార్మికురాలు తాగిన మందు పేరు కూడా డాక్టర్లకు చెప్పకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మున్సిపాలిటీలో వరుసగా ప్రమాద ఘటనలు జరిగి కార్మికుల ప్రాణాల మీదకు వస్తున్న అధికారుల పని తీరులో మార్పు రావడం లేదని విమర్శించారు. ఇటీవల కరెంట్ షాక్ తగిలి దుర్గాప్రసాద్ అనే కార్మికుడు హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న ఘటన జరిగి 20 రోజులు గడవక ముందే ఇలా జరగడమంటే మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇలాంటి ప్రమాదకర రసాయనాల పనులు కేటాయించేటప్పుడు సూపర్ వైజర్లు సరిగ్గా వ్యవహరించకపోవడం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. చికిత్స పొందుతున్న కార్మికురాలికి పూర్తిగా నయం అయ్యేవరకు మున్సిపల్ అదికారులు భాధ్యత తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని,భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,వంగా రవిశంకర్,మురళి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో జరిగే పంద్రాగస్టు వేడుకలకు ప్రత్యేక అతిధిగా సర్పంచ్ కృష్ణకుమారికి ఆహ్వానం



**చల్లపల్లి : అవనిగడ్డ: ఆగస్టు 9(వార్తాప్రభ ప్రతినిధి)**న్యూఢిల్లీ ఎర్రకోటలో ఈనెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారికి ప్రత్యేక అతిధిగా ఆహ్వానం అందింది. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ సంస్థ ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కృష్ణకుమారి పాల్గొననున్నారు. ఢిల్లీలో జరిగే పంద్రాగస్టు వేడులకు రాష్ట్రంలో ఐదుగురు మహిళా ప్రజాప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ డైరెక్టర్ విఆర్.కృష్ణతేజ మైలవరపు ఉత్తర్వులు అందించారు.

**రాష్ట్రం నుంచీ ఎంపికైన ఐదుగురు మహిళా ప్రజాప్రతినిధులలో కృష్ణకుమారి ఒకరు.** ఎర్రకోటలో జరిగే పంద్రాగస్టు వేడుకలకు రాష్ట్రం నుంచీ ఎంపికచేసిన మహిళా ప్రజాప్రతినిధుల్లో చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి ఒకరు. చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారితోపాటు అల్లూరి సీతారామరాజు జిల్లా మినుములూరు సర్పంచ్ లంకెలి చిట్టమ్మ, అనంతపురం జిల్లా గోళ్ల సర్పంచ్ బి.కవిత, పశ్చిమ గోదావరి జిల్లాలో వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, గుంటూరు జడ్పీచైర్పర్సన్ కె.హెనీ క్రిస్టీనాలు ఎంపికయ్యారు. ప్రతి జిల్లా నుంచీ పంచాయతీరాజ్ అధికారులు ఒక సర్పంచ్ ను ప్రతిపాదించగా వారిలో నుంచీ రాష్ట్రం తరపున ముగ్గురిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రందాగస్టు వేడుకలకు ప్రత్యేక అతిథులుగా ఎంపికచేశారు. ఎంపికైన ప్రజాప్రతినిధులు భర్తతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు చేసింది. 14వ తేదీన ఢిల్లీలోని జన్ పథ్ లోని డా. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో జరిగే "పాజిటివ్ ఇంపాక్ట్ ఆఫ్ వుమెన్ లీడర్షిప్ ఇన్ పంచాయతీ" జాతీయ వర్క్ షాపులో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొంటారు. అనంతరం తీన్ మూర్తి మార్గ్ లోని ప్రధాన మంత్రి సంగ్రహాలయను సందర్శిస్తారు. 15వ తేదీ ఉదయం ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కృష్ణకుమారి పాల్గొంటారు.

# కాలనీ ఏదైన నిధులు పంచాయితీవే

## –గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



. **విన్నన్నపేట ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరా నగర్ లో డ్రైనేజీ తీసిన త్రాగునీరు అందించిన ఎన్టీఆర్ కాలనీలో పారిశుద్ధ్య సమస్య పరిష్కరించిన రాజీవ్ కాలనీలో 40 పైపులైన్లు ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మాణం చేస్తున్న గ్రామపంచాయతీ నిధులతోనే జరుగుతోందని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మీడియా సమావేశంలో చెప్పారు. గ్రామపంచాయతీ నిధులు ప్రజలకు పారిశుధ్యం తో పాటు ఆరోగ్యం అందిస్తూ వీధిలైట్లు రోడ్లు ఏర్పాటు చేయటం తమ విధి అని తాము అందుబాటులో ఉన్నా లేకున్నా ఈవో హరికృష్ణ పర్యవేక్షణలో పనులు జరుగుతాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెక్కలపు వెంకట కుటుంబరావు, వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఏఈ దేవ సహాయం వైసీపీ నాయకులు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ కి బిజెపి నాయకులు ఘన సత్కారం



**చేజర్ల ఆగష్టు 09 (వార్తాప్రభ)** నెల్లూరుకు శుక్రవారం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి జిల్లా భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చేజర్ల మండలం బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు చేజర్ల బిజెపి ప్రధాన కార్యదర్శులు లాలి వెంకటయ్య కామంచి భద్రయ్య సీనియర్ నాయకులు తెల్లబాటి వెంకట రామానాయుడు చేజర్ల దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు గొల్లపల్లి బిజెపి కొమ్మల ప్రసాద్ పాల్గొని మంత్రిని ఘనంగా సత్కరించడం జరిగినది. మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి బిజెపి నాయకులు అర్జీలు పూర్వకంగా తీసుకెళ్లడం జరిగినది. మంత్రి చేజర్ల బీజేపీ నాయకులను ఆప్యాయంగా పలకరించడం జరిగినది. మంత్రి మాట్లాడుతూ మండలాల్లో గ్రామాలలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త నాయకులు అడుగులు వేయాలని సూచించారు. పార్టీకి అండగా నిలిచిన హ్యాపీ బలోపేతం దిశగా ముందుకు తీసుకెళ్లే ప్రతి ఒక్కరికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# నాటిన మొక్కలను నీరు పోసి వృక్షంలా పెంచి పోషించాలి

## – కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 9 (వార్తాప్రభ)**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయిదుర్గం గ్రామం లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు గోపనపల్లి తండా జీహెచ్ఎంసీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో నిర్వహించిన వంటి వనమహోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్,రాయదుర్గం విద్య కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్,డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగ మల్లేశ్వరి,ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తాజ్ బాబు,యూబీడి డిప్యూటీ డైరెక్టర్ అనిల్,మేనేజర్ విక్రమ్ చంద్ర,మరియు ఇతర జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొని మొక్కలు పంపిణి చేసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్ని అన్నారు. నాటిన మొక్కలను వృక్షంలా నీరు పోసి పెంచాలన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యతేనని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్ని అన్నారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,యూబీడి డిప్యూటీ అనిల్,మేనేజర్ విక్రమ్ చంద్ర,కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్,రాయదుర్గం విద్య కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్,ప్రధాన ఉపాధ్యాయులు తాజ్ బాబు,ఉపాధ్యాయులు మమత, క్రాంతి,దేవమని, లక్ష్మణ్,మహిపాల్,శ్రీనివాస, వసంత,శాంత కృష్ణవేణి, మమతా సీనియర్ నాయకులు,జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు,రాయిదుర్గం గ్రామం వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏమిటి వివక్ష – దళిత నేతలు ఆగ్రహం



**విన్నన్నపేట ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరానికి సెంటర్ ఆఫ్ ద ఎట్రాక్షన్ గా 2006 అడుగుల ఎత్తులో నిర్మించిన దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనం నకు సంబంధించిన ప్రారంభోత్సవ శిలాఫలకాలపై ఉన్న ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి గుర్తులు చెరిపివేయాలనుకోవడం విచారకరమని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్త పార్టీ పిలుపుమేరకు ర్యాలీగా నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూలదండలు వేసి పూజలు చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం విషయంలో కక్ష సాధింపు హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, దళిత జాతి ముద్దుబిడ్డలు ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గొర్రెలాజర్ ఎంపీటీసీ గద్దల మల్లయ్య మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య, ఎం తిరుపతిరావు ముంగా జయరాజు మేకల రవి విసన్నపేట సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు తాతకుంట్ల సర్పంచ్ వెంకటేశ్వరరావు, చంద్రుపట్ల. సర్పంచ్ బాలకొండయ్య విస్సన్నపేట గ్రామ ఉపసర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు .వైసీపీ నాయకులు కొండపర్వ మంగయ్య కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సానుభూతిపరులు పాల్గొన్నారు.

# స్కిల్ హబ్స్‌ల లోని శిక్షణలు నాణ్యవంతంగా అందించాలి..

## ఉయ్యూరు, గుడివాడల లోని స్కిల్ హబ్స్‌ను సందర్శించిన నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎం.డీ, సీ.ఈ.ఓ గణేష్ కుమార్..



**గుడివాడ :ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ & సీఈఓ జి.గణేష్ కుమార్ శుక్రవారం నాడు ఉయ్యూరు లో గల ఎన్ఏసీ ట్రైనింగ్ సెంటరు నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను, అదేవిధంగా గుడివాడ లోని కె.బి.ఆర్ ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను సందర్శించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ స్కిల్ హబ్ లలో అందిస్తున్న కోర్సుల వివరాలను అడిగి తెలుసుకొని, శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారని, అదేవిధంగా స్కిల్ హబ్స్ లలో అందిస్తున్న శిక్షణలు నాణ్యవంతంగా అందించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నైపుణ్యాభివృద్ధి అధికారికి, కళాశాల ప్రిన్సిపల్ కు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.గౌరీ మణి, ఏపిఎస్ఎస్డీసీ సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# మహిళలు అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు



అందరూ ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. రోటరీ విజయవాడ మిడ్ టౌన్, మరియు రోటరీ విజయవాడ శ్రీ దుర్గ సంయుక్త ,ఆధ్వర్యంలో భవానిపురంఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనా ముఖ్య అతిథిగా హాజరై వందమంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందాలన్న సంకల్పంతో కోల్ ఇండియా లిమిటెడ్ వారు , సిఎస్ఆర్, ప్రాజెక్టులో భాగంగా కుట్టు మిషన్లను అందించడం శుభ పరిణామం అన్నారు. కోలిండియా ప్రాజెక్టు వారు , రోటరీ మిడ్ టౌన్,రోటరీ శ్రీదుర్గ వారు, తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తన చేతుల మీదుగా రెండవసారి కుట్టు మిషన్లను పంపిణీ చేయడం సంతోషం అన్నారు. రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గం లోని మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చి , మరిన్ని కుట్టు మిషన్లను పంపిణీ చేసి మహిళా అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రావూరి వెంకటసుబ్బారావు, చైర్మన్ గొడుగు కృష్ణారెడ్డి, గుడిపాటి కిషోర్, కె.వి శ్రీనివాసరావు, స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ శివ శంకర్ రావు, కూటమి నాయకులు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెస్ బేగ్, యేదుపాటి రామయ్య, తిరుపతి అనూష, అబ్దుల్ ఖాదర్, రోటరీ క్లబ్ మహిళలు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల విన్నూత ఆలోచన



**వలిగొండ:ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాదాల నివారణకు వలిగొండ పోలీస్ స్టేషన్ పోలీసులు వినూత్న ఆలోచన చేశారు. వలిగొండ చివరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గతంలో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉండేవి. గతంలో ప్రాణ నష్టం కూడా సంభవించిన సందర్భాలు ఉన్నాయి.రోడ్డు ఫుల్ టర్నింగ్ ఉండడంతో బ్రేక్ కట్టల్ ఉన్న కనిపించక పోవడంతో రాత్రిపూట ఎలాంటి సింబల్స్ లేకపోవడంతో ప్రమాదం జరగటానికి అవకాశం ఉన్నందున ప్రమాదాలు తగ్గించుట కొరకు స్థానిక ఎస్సై మహేందర్ విన్నూతంగా ఆలోచించి.శుక్రవారం పోలీస్ పెట్రోలింగ్ సిబ్బందితో కలిసి టర్నింగ్ పై ఉన్న బ్రేక్ కట్టలపై తెల్లటి గీతలు రంగులు వేసి దీనితో రాత్రిపూట వాహనాల లైట్ వెలుగులతో రేడియం స్టికెర్స్ మెరుస్తుండటం తో ప్రమాదాలు చాలా వరకు తగ్గటానికి అవకాశం ఉంది అని ఎస్ఐ తెలిపారు.వాహనదారులు కూడా ప్రమాదాల నివారణకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాలని సూచించారు.ప్రమాదాల నివారణకు పోలీసుల ఆలోచనలను వాహనదారులు స్వాగతించారు.

# తొర్రూర్ పట్టణ కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

## తహశీల్దార్ కు వినతి పత్రం



**తొర్రూర్ ఆగస్టు 9 (వార్తా ప్రభ )**స్థానిక డివిజన్ కేంద్రం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలంటూ తొర్రుర్ రూరల్ మండలం బీజేపీ అధ్యక్షులు కస్తూరి పులేందర్,అర్బన్ అధ్యక్షుడు అలిసేరి రవిబాబు ఆధ్వర్యంలోమండల తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. శుక్రవారంఈ సందర్భంగా కస్తూరి పులేందర్ మీడియాతో మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రం ఏర్పడిన నాటినుండి నేటి వరకు తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయం మరియు డీఎస్పీ ఆఫీస్ మాత్రమే ఏర్పాటు చేశారని ప్రజల చిరకాల కోరిక అయినా సబ్ రిజిస్టార్ కార్యాలయం ఇంతవరకు ఏర్పాటు చేయలేదని, రిజిస్ట్రేషన్ కార్యక్రమాల కోసం తొర్రూరు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రతిరోజు మహబూబాబాద్ వెళ్లవలసిన పరిస్థితులు ఉన్నాయని, దినదినాభివృద్ధి చెందుతున్న తొర్రూర్ డివిజన్ కేంద్రంలో భూమి క్రయ విక్రయాయలు కూడా బాగానే జరుగుతాయని అన్నారు. తొర్రూరు డివిజన్‌కు సబ్ రిజిస్టార్ కార్యాలయం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలొ ఎస్సీ మోర్చ మానుకోట జిల్లా అధ్యక్షుడు తూర్పాటి సాయి ముఖేష్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శ కొండ యాకన్న, బీజేపీ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్, తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్, రాజేంద్ర, కసిరబోయిన రామ్మూర్తి, చెన్నబోయిన రాజు యాదవ్, సారయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం తగదు



**విజయవాడ :ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పడగొట్టేరు, అంబేద్కర్ పేరు తీసేశారని వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసత్య ప్రచారాన్ని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి.సురేంద్ర బాబు ఖండించారు. అంబేద్కర్ విగ్రహాన్ని గాని ,పేరుని గాని ఎవరు కనీసం టచ్ కూడా చెయ్యలేదని , కేవలం దళిత వ్యతిరేకి, పెత్తనదారి జగన్ మోహన్ రెడ్డి పేరుని మాత్రమే తొలగించారన్నారుఅంతే కానీ బాబాసాహెబ్ విగ్రహానికి ఎలాంటి హాని జరగలేదని ఎలాంటి అవమానం జరగలేదన్నారు. అసత్య ప్రచారాలు చెయ్యడం, ప్రతిదీ రాజకీయం చెయ్యడం. వైఎస్ఆర్ పార్టీ కి, సాక్షి కి అలవాటు గా మారింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి అంబేద్కరిస్టు, ప్రజా వాదుల అందరూ కూడా జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారాన్ని, నీచమైన రాజకీయాలను గ్రహించాలి అందరికీ విజ్ఞప్తి చేస్తూన్నాము.రాబోయే కాలంలో వైఎస్ఆర్ పార్టీ అంబేద్కర్ గారి విగ్రహాలు, దళితులను, మైనారిటీ లను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చెయ్యాలి అని ప్రయత్నాలు చేస్తుంది. దీనిని సిఎం చంద్రబాబు గారు గ్రహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పక్కన జగన్ పేరు పెట్టవద్దని ప్రభుత్వానికి తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానం పరిసిన వ్యక్తి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎలా అంటే విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తీసి , తన పేరు పెట్టుకొని , అంబేద్కర్ ని అవమాన పరిసిన వ్యక్తి జగన్. దళితులను చంపిన వారిని, దళితులను అవమాన పరిచిన వారిని , దళితుల భూములు దోచుకున్న వారిని తన పక్కన పెట్టుకొని, అంబేద్కర్ వారసులను అవహేళన చేసిన వ్యక్తి జగన్, అంబేద్కర్ పేరు జిల్లా కి పెడతానని చెప్పి రాష్ట్రంలో కులాలు మధ్యన గొడవలు పెట్టిన వ్యక్తి జగన్, అంబేద్కర్ వారి పేరుతో రాజకీయం చేసి దళితులను మోసం చేసి పార్టీ వైఎస్ఆర్ పార్టీ. అందుకే జగన్ మోహన్ రెడ్డి నీచమైన రాజకీయాలకు దళితుల ఎవరు వత్తాసు పలక వద్దు అని దళిత జాతికి విజ్ఞప్తి చేశారు. జగన్ పేరు ని తొలగిస్తే ,ఏదో జరిగి పోయినట్లు మాట్లాడుతున్న వైఎస్ఆర్ పార్టీ దళితుల నాయకుల తీరును తీవ్రంగా తప్పు పడుతున్నామన్నారు. వైఎస్ఆర్ అసత్య ప్రచారాన్ని, సాక్షి అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎస్ ఎస్ డి నాయకులు. పిల్లి.సురేంద్ర బాబు మాజీ- సైనికుడు, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.రాష్ట్ర కార్యదర్శి యర్రం సుధీర్, ఫణింద్ర కుమార్ మాట్లాడారు

# ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా విద్యార్థులకు అవగాహన సదస్సు



**తిరుపతి ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఇంజనీరింగ్ ఈసీఈ విభాగం మొదటి సంవత్సరం చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ 'నాంది 2కె24 ' పేరుతో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం (అవగాహన సదస్సు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కి చెందిన ఆచార్యులు డాక్టర్ ఆదిభట్ల శ్రీదేవి మాట్లాడుతూ కోవిడ్ కి ముందు ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్స్ చిప్స్ తయారీ కోసం చైనా పై ఆధారపడే వాళ్ళమని అయితే ప్రస్తుతం భారతదేశంలో సెమీ కండక్టర్స్ ఎలక్ట్రానిక్ చిప్స్ తయారు చేయడం ప్రారంభించిందని కావున ఈసీఈ చదివే విద్యార్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయని ఆయన తెలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా విద్యార్థులకు కళాశాల తరపున స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన ఆశయాలతో విద్యను అభ్యసించాలని అప్పుడే మనం అనుకున్న స్థాయికి ఎదగ గలుగుతాం అని ఆయన అన్నారు. మనం చదివిన చదువు మరొకరికి ఉపయోగపడే విధంగా మనం ఎదుగుతూ పక్కన వాళ్ళకి సహాయం చేసినప్పుడే మనం చదివిన చదువుకి సార్థకం ఉంటుందన్నారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కావున ప్రతి విద్యార్థి అకుంఠిత దీక్షతో విద్యనభ్యసించి మంచి ఫలితాలతో ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ కోర్సులో ఎంతో అనుభవం, పరిజ్ఞానం పొందు పంచుకుంటారని ఆయన తెలియజేశారు. తమ విద్యాసంస్థలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం కళాశాల యాజమాన్యం తీసుకుని చర్యల గురించి, కళాశాల ప్రాముఖ్యతను వివరించారు. అత్యున్నతన ప్రమాణాలతో ఏటా ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ స్థాయి ప్రదర్శనతో ఎస్వీ కళాశాలలు గణనీయమైన వృద్ధిని సాధిస్తూ ముందుకు పోతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలతో పోల్చుకుంటే ఎక్కడ లేనంత విధంగా ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల అత్యధికంగా మొదటి విడత లోనే 2040 సీట్లు పూర్తయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. గత సంవత్సరం 2100కు పైగా విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు పొందారని కొనియాడారు.అనంతరం ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివేందుకు తమ కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు కళాశాల తరపున విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాలలోని మౌలిక వసతుల గురించి వివరించారు. కళాశాలలోని లాబరేటరీ లు, లైబ్రరీ, ప్లేగ్రౌండ్ , కంప్యూటర్ ల్యాబ్ అదేవిధంగా కళాశాలలో జరుగుతున్నటువంటి క్యాంపస్ ప్లేస్మెంట్స్ మరియు శిక్షణా తరగతులు గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. విద్యార్థులకు తమ సబ్జెక్టులలో ఎటువంటి సందేహాలు వచ్చిన వెంటనే ఉపాధ్యాయుని అడిగి తెలుసుకోవాలని ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్క విద్యార్థి కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం ,ప్రదీప్ అంబవరం నూతన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఈడుపుగల్లు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం



**కంకిపాడు ఆగస్టు 9 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని ఈడుపుగల్ సబ్టేషన్ పరిధిలో శనివారం ఉదయం విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు పనులు చేపట్టడంతో, ప్రొద్దుటూరు,గాయత్రి విహార్, వై వి గూడెం, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లి, మద్దూరు, గొడవరు, కాసరనేని వారి పాలెం, ఈడుపుగల్లు గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు, రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కార్పోరేటికరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం సిఐటియు




**ఇబ్రహీంపట్నం ఆగస్టు09 (వార్తా ప్రభ ప్రతినిధి):-** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 9న దేశ వ్యాప్తంగా కార్మిక , రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్పోరేటికరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్. కొండపల్లి ఐడిఏ లో జరిగిన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 9న దేశ వ్యాప్తంగా కార్మిక , రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్పోరేటికరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని , కార్మిక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక హక్కుల పరిరక్షణ కై , ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కై, వ్యవసాయ రంగం లో డాక్టర్ స్వామి నాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతు మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ ల నుండి కాపాడాలని, కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, లారీ డ్రైవర్స్, ముఠా వర్కర్స్ కీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్స్ తో నేడు తలపెట్టిన నిరసన కార్యక్రమం కొండపల్లి ఐడిఏ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు, వెంకటేశ్వరరావు, రాంబాబు, పాపారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనకు జనసేన నాయకుల సత్కారం

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 09(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండపల్లి పురపాలక



నూతన కమిషనర్ బి.రమ్యకీర్తనను జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో - కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్, జనసేన పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, నాయకులు రాగాల నాని, వెంకీ తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను. కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఆమె తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మోడల్ స్కూలులో వసతుల ఏర్పాటు పై పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి ఆగస్టు 9 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూలును శుక్రవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వసతుల ఏర్పాటు పై పర్యవేక్షించారు. స్కూలులో చదువుతున్న



విద్యార్థులను వసతుల గురించి అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ అధికారులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కనిగిరి పట్టణంలో మోడల్ స్కూల్ ను తీర్చిదిద్ది, వసతుల రూపు కల్పనకు చర్యలు తీసుకుంటామని, డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# గుడివాడ, వాంబే కాలనీలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రతిష్ట వేడుకలు..

## శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** : గుడివాడ పట్టణం వాంబే కాలనీలో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా విగ్రహ ప్రతిష్ట... శిఖర ప్రతిష్ట... మహా కుంభాభిషేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. దేవస్థాన ప్రతిష్ట పూజల్లో భక్తులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, యాగ,హెూమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి, దేవస్థాన సంప్రదాయం ప్రకారం సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు.. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి.. గుడివాడ అభివృద్ధికి అడ్డుగా ఉన్న విఘ్నాలన్ని తొలగిపోవాలన్నారు. రాబోయే వినాయక చవితి పర్వదిన వేడుకలను గుడివాడలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్న ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు. వేడుకల్లో భాగంగా భారీ అన్న సమారాధన నిర్వహించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, వార్డ్ టిడిపి నాయకులు రెడ్డి అప్పారావు, శ్రీనివాస్.. పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం ముదావహం..

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో కార్యదర్శి జి. కిరణ్ తన తండ్రి కీ.శే. సత్యనారాయణ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం..




**గుడివాడ ఆగస్టు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** : శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యం లో స్థానిక మాంటీస్సోరి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలకు రు.10,000/- ల విలువ గల ఆటోమెటిక్ ఎలక్ట్రికల్ బెల్ ను బహుకరించడం జరిగినది. రోటరీ కార్యదర్శి జి. కిరణ్ బాబు వారి నాన్న గారైన కీ.శే. గుళ్ళపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఈ ఆటోమేటిక్ ఎలెక్ట్రానిక్ బెల్ ను రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ద్వారా మాంటీస్సోరి ఉన్నత పాఠశాలకు అందించినారు. ఈ సందర్భంగా మాంటీస్సోరి విద్యా సంస్థల అధ్యక్షురాలు వల్లూరుపల్లి లక్ష్మీ మాట్లాడుతూ దాతలు కీర్తిశేషులైన తమ తల్లిదండ్రుల, పెద్దల జ్ఞాపకార్థం సమాజానికి పాఠశాల లకు ఉపయోగపడే సేవలు చేయడం ముదావహం అన్నారు. రోటరీ అధ్యక్షులు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో కూడ విద్యా సంస్థలకు, విద్యార్థులకు రోటరీ క్లబ్ ద్వారా నోటు బుక్స్ పంపిణీ, మెడికల్ క్యాంపులు, రోటరీ యూత్ ఫెస్టివల్ వంటి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటీస్సోరి విద్యా సంస్థల కరస్పాండెంట్ పొట్లూరి రమాదేవి, ట్రెజరర్ కె.ఝాన్సీ, ప్రధానోపాధ్యాయిని గుళ్ళపల్లి పద్మావతి, రోటరీ మాజీ అధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖరరావు, యలమంచిలి రెడ్డియ్య చౌదరి, బలుసు శంకరరావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ముళ్ళపూడి రమణమూర్తి, సభ్యులు ఏ.వి.రంగారావు, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్ మరియు మాంటిస్సోరి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయవాడ -గన్నవరం విమానశ్రయం అభివృద్ధి కమిటీ సభ్యులు గా ఎన్నికైన తెలుగుదేశం నాయకులు "యూత్ ఐకాన్" కామేపల్లి తులసిబాబుని ఘనంగా సత్కరిస్తున్న టి.ఎన్.ఎస్.ఎఫ్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గంలో విజయానికి దూరమైన టీడీపీ విజయాన్ని సునాయాసం చేయడంలో.. ముఖ్యంగా సీనియర్ నేతల మధ్య సమన్వయం చేయడంలో తులసీబాబు తన యుక్తిని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొసరాజు ఉపేంద్ర, గూడూరు సురేంద్ర, సూరగాని సూరిబాబు, నరగాని వంశీ, ఇమ్మాన్యుయేల్, యేసోబు, సుంకర యువజిత్, నిమ్మగడ్డ అరవింద్, పాపారావు, ఇస్హాక్, భాను, నితీష్, క్రాంతి, కాజాసాయి, ప్రసాద్, రాంబాబు, జోజి, రవితేజ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188